ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital



Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-11-2025,మంగళవారం


# ఢిల్లీ పేలుడు వెనుక ఉగ్ర కుట్ర!



.పోలీసులు ప్రజలను శాంతంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల గురించి వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

.ప్రస్తుతం ప్రతి రాష్ట్రంలో భద్రతా చర్యలు మరింత కఠినంగా అమలు చేస్తున్నారు.

. ఢిల్లీ పేలుడు.. విచారణకు ఆదేశించిన హోంమంత్రి

.ఢిల్లీ పేలుడు ఘటన.. 13కి చేరిన మృతుల సంఖ్య అత్యంత విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

**న్యూఢిల్లీ, నవంబర్ 11:**ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు అత్యంత జాగ్రత్తగా దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఢిల్లీ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ప్రారంభ దర్యాప్తు ప్రకారం ఇది సాధారణ ప్రమాదం కాదని, ఉగ్రవాద దాడి కోణంలో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసును ఉగ్రనిరోధక చట్టం సెక్షన్ 16,18 కింద నమోదు చేశారు. అంటే ఇది టెర్రరిజం"మరియు కాన్స్పిరసీ" సంబంధిత నేరంగా పరిగణించబడుతుందని అర్థం. పేలుడు జరిగిన ప్రాంతంలో ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ బృందాలు ఇప్పటికే పరిశీలనలు జరిపాయి. సంఘటనా స్థలంలో సేకరించిన అవశేషాలు, రసాయన పదార్థాల నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక పరిశీలనలో అమ్మోనియం నైట్రేట్, పెట్రోల్ ఆధారిత పేలుడు పదార్థాలు ఉన్నట్లు సమాచారం. చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజీలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో రాత్రంతా భద్రతా బలగాలు గస్తీ నిర్వహిస్తున్నాయి. ఈ ఘటన నేపథ్యంలో పలు దేశాల ఎంబసీలు తమ దేశ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా మరియు ఫ్రాన్స్ ఎంబసీలు భారతదేశంలో ఉన్న తమ పౌరులకు ఎర్రకోట, చాందినీ చౌక్ పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని అడ్వైజరీ విడుదలచేశాయి. మరికొన్ని దేశాలు కూడా తమదౌత్య సిబ్బందికి అదనపు భద్రతాచర్యలుచేపట్టాయి. ప్రస్తుతం ఢిల్లీ నగరం మొత్తం హైఅలర్ట్‌లో ఉంది. ఈ ఘటన వెనుక ఉన్న అసలు ఉద్దేశం, దానికి బాధ్యులు ఎవరో కనుగొనడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ కొనసాగిస్తున్నాయి. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఇది ఉగ్రవాద చర్య కావచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనితో దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, ముంబై, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. పోలీసులు ప్రజలను శాంతంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల గురించి వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.



# అందెశ్రీకి కన్నీటి నివాళి.. పాడె మోసిన సీఎం

**హైదరాబాద్, నవంబర్11:**తెలంగాణ రాష్ట్ర గేయకవి, ప్రముఖ రచయిత అందెశ్రీ మృతి పట్ల రాష్ట్రవ్యాప్తంగా విషాదం నెలకొంది. ఆయనకు నేడు ఘట్‌కేసర్ సమీపంలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. లాలాపేట్ నుంచి ఘట్‌కేసర్ వరకు సాగిన అంతిమయాత్రలో వేలాది మంది అభిమానులు, సాహిత్యప్రియులు, రాజకీయ నేతలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, టీపీసీసీ చీఫ్ హాజరు అంత్యక్రియలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ హాజరయ్యారు. సీఎం రేవంత్ అందెశ్రీ పార్థివ దేహానికి పుష్పాంజలులు అర్పించి, పాడె మోసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందెశ్రీతో ఉన్న తన అనుబంధాన్ని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు. అందెశ్రీ అంత్యక్రియలు జరిగిన ప్రదేశంలో అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయన సాహిత్య వారసత్వాన్ని స్మరించుకునేలా ప్రత్యేకంగా పార్క్, విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. కుటుంబానికి రేవంత్ భరోసా సీఎం రేవంత్ రెడ్డి, అందెశ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అందెశ్రీ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించిన కవి. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది"అని భరోసా ఇచ్చారు. తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అందెశ్రీ మృతి తీరని లోటుగా మారిందని సాహిత్య వేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన రచనలు, పాటలు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.



## బంగారం - వెండి మార్కెట్లో డిమాండ్ పెరుగుదలతో కొత్త ఎత్తులు

**న్యూఢిల్లీ, నవంబర్11:** ఇటీవల రోజులలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ నుంచి వచ్చిన బలమైన సంకేతాలు, అలాగే దేశీయ మార్కెట్‌లో డిమాండ్ పెరగడం వల్ల ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. లక్నో డివిజన్‌తో పాటు ఉత్తర భారతదేశ వ్యాప్తంగా బంగారం, వెండి వ్యాపారం మరింత చురుకుగా మారింది. లక్నో మార్కెట్‌లో 24 క్యారెట్ బంగారం ధర 1,25,000/10 గ్రాములకు చేరుకోగా, వెండి ధర 1,55,500/కిలో వరకు నమోదైంది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గోల్డ్ జువెలరీ పై డిమాండ్ మరింతపెరిగింది. బులియన్ మార్కెట్లలో రద్దీ పెరిగింది 11/11/25): స్థానిక బంగారంవెండి వ్యాపారుల మాటల్లో.. ఇటీవల రోజుల్లో షోరూమ్‌లకి వచ్చే కస్టమర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెబుతున్నారు. ధరలు ఎక్కువగానే ఉన్నా, సురక్షితమైన పెట్టుబడి అని భావించి చాలా మంది ఇంకా బంగారానే మొదటి ఎంపికగా చూస్తున్నారు. లక్నోలోని అమీనాబాద్, అలంకార్ రోడ్, చౌక్, అలంబాగ్ వంటి ప్రధాన మార్కెట్లలో ఉదయం నుండే రద్దీ కనిపిస్తోంది. ఎందుకు పెరుగుతున్నాయి ధరలు? అంతర్జాతీయంగా:ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అనిశ్చితి భౌగోళిక ఉద్రిక్తతలు డాలర్ బలహీనత ఈ పరిస్థితులు సేఫ్ హేవెన్ ఆస్తిగా ఉన్న బంగారం వైపుపెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఫలితంగా భారతమార్కెట్ కూడా ప్రభావితమైంది. గోల్డ్ కంటే వెండికే ఎక్కువ పెరుగుదల (11/11/25):ఈ సారి వెండి ధరల పెరుగుదల బంగారాన్ని కూడా మించివేసింది. కారణాలు: ఎలక్ట్రానిక్స్ తయారీ సౌరశక్తి పరిశ్రమలు మెషినరీ మరియు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ వెండి వినియోగం వేగంగా పెరుగుతుండటం వల్ల ధరలు ఎగిసిపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. రాయ్‌బరేలీ, ఉన్నావో, సీతాపూర్, బరబంకి వంటి ప్రాంతాల్లో కూడా వెండి ధరలు 1,55,000/ కిలో వద్ద స్థిరంగా కొనసాగుతున్నాయి. బంగారం కొనుగోలు చేసే వారు, మార్కెట్లో నేటి తాజా ధరలను తెలుసుకుని కొనుగోలు చేయడం మంచిది.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై రేవంత్ రెడ్డి సీరియస్

**హైదరాబాద్, నవంబర్11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శక్తి వంతమైన వ్యూహాలతో ముందుకు సాగుతోంది. చివరి ఓటు పడేంత వరకు ఏపాటి నిరక్ష్యం లేకుండా పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నేతలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రతి ఓటరిని ఇంటి నుంచి పోలింగ్ కేంద్రంవరకు తీసుకెళ్లి, తిరిగి సురక్షితంగా ఇంటికి చేరేలా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటుకూడాగెలవనికాంగ్రెస్, ఈసారి జూబ్లీహిల్స్‌లో విజయం సాధించి నగరంలో తన బలాన్ని పెంపొందించాలని సంకల్పించింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో సాధించిన విజయం తర్వాత, పార్టీ ఈ సీటును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మంత్రులతో సీఎం సమీక్ష సోమవారం ఉదయం సీఎంరేవంత్‌రెడ్డి తన నివాసంలో మంత్రులతో ప్రత్యేక అల్పాహార సమావేశం నిర్వహించారు. రేపు జరిగే పోలింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చివరినిమిషం వ్యూహాలు, ప్రజల స్పందన వంటి అంశాలపై చర్చజరిగింది. ప్రతి డివిజన్‌లో ఓటర్ల ధోరణిని అంచనా వేస్తూ, ఎక్కడ బలహీనతలు ఉన్నాయో గుర్తించి వాటిని సరిదిద్దే



చర్యలు తీసుకోవాలని సీఎంసూచించారు. మంత్రులు ప్రజల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రేవంత్ రెడ్డి నాయకత్వంపై సానుకూల స్పందన ఉందని వివరించారు. ఈఅంశాలను పోలింగ్ రోజున ఓటర్లకు గుర్తుచేయాలని ఆయన సూచించారు. వృద్ధులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టికాంగ్రెస్‌నేతలు ప్రతి ఓటరిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లే >>2

# 8.54 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు.. మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు కూడా వేగవంతం

**హైదరాబాద్, నవంబర్11:**ఖరీఫ్ 202526 సీజన్‌లో ఇప్పటివరకు 8.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇది గత సంవత్సరం ఇదే రోజున కొనుగోలు చేసిన 3.94 లక్షల మెట్రిక్ టన్నుల కంటే రెండింతలు ఎక్కువ అని నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధాన్యంతో పాటు మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణ దేశ చరిత్రలోనే ఒకే సీజన్‌లో 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించుకోవడం ఒక చరిత్ర సృష్టించడమని మంత్రి పేర్కొన్నారు. కొనుగోళ్ల వివరాలు, రైతుల చెల్లింపులు ఇప్పటివరకు 3.95 లక్షల మె.ట సన్నాలు, 4.59 లక్షల మె.ట దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. మొత్తం రూ. 2,041.44 కోట్ల విలువైన ధాన్యం సేకరించగా, గత ఏడాది కంటే ఇది రెట్టింపు. ఇందులో రూ. 832.90 కోట్లు ఇప్పటికే రైతులకు చెల్లించగా, మిగిలిన మొత్తాన్ని కొనుగోళ్ల నమోదు తర్వాత 48 గంటల్లో చెల్లించనున్నట్లు తెలిపారు. సన్నాల బోనస్ కూడా గత ఏడాదితో పోలిస్తే 43.02 కోట్ల నుంచి ఈ సంవత్సరం 197.73 కోట్లకు పెరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్లు కనీస మద్దతు ధర బోనస్ రైతులకు వెంటనే చెల్లించేలా పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రక్షించడానికి తార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉంచి, మిల్స్‌కు వెంటనే తరలించాలని ఆదేశించారు. పత్తి, మొక్కజొన్న సమస్యలు, కేంద్రానికి విజ్ఞప్తిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్



కొనుగోళ్లపై కలెక్టర్లతో చర్చించారు. మొక్కజొన్న రైతులు ఎకరాకు కొనుగోలు పరిమితిని 18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచిన ప్రభుత్వ నిర్ణయంపై సంతృప్తిగా ఉన్నారని కలెక్టర్లు తెలిపారు. అయితే, పత్తి కొనుగోళ్ల విషయంలో సీసీఐ నిబంధనల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్లు వివరించారు. దీనిపై స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు, పత్తి కొనుగోళ్ల పరిమితిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుండి 12 క్వింటాళ్లకు పెంచేందుకు కేంద్రప్రభుత్వంపైఒత్తిడితీసుకువస్తామన్నారు. వర్షాల కారణంగా రంగు మారిన సోయాబీన్ పంటను కూడా కొనుగోలు చేయడానికి అనుమతించాలంటూ కేంద్రాన్ని అభ్యర్థించామని తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా సుమారు1.10 లక్షల ఎకరాలలో పంటనష్టం వాటిల్లిందని>>2

# కల్తీనెయ్యిలో కీలకం గత టిటిడి బోర్డు పెద్దలే! అధికారుల నుండి సమాచారం



**తిరుమల, నవంబర్11:**మార్కెటింగ్, కొనుగోళ్ల విభాగం అధికారుల నుండి సిట్ కీలక సమాచారం తిరుమల: దేవుని లడ్డూల తయారీలో 2020 నుండి 2024వ సంవత్సరంవరకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో కీలకంగా గత టిటిడి బోర్డు పెద్దలే ఉన్నారనేది సిబిఐ సిట్ అధికారులు రాబట్టిన సమాచారం. ఈ కేసులో టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ల కమిటీలో అధికారుల నుండి సిట్ రాబట్టిన సమాచారంతో ఇప్పుడు ఇటీవల సిట్ అరెస్ట్ చేసిన చిన్న అప్పన్న, అజయ్ కుమార్లను కస్టడీకి తీసుకునేందుకు ఎసిబి కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై ఎసిబి న్యాయమూర్తి కస్టడీకి అప్పగిస్తే తదుపరి ఎవరి పేర్లు బయటకు రానున్నాయనేది తెలిసినా సిట్ అధికారికంగా స్పష్టతనీయలేదు. ఇప్పటికే కల్తీనెయ్యిలో గత బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి సంబంధించిన బ్యాంకు లావాదేవీల వివరాలను సమర్పించాలని సిట్ ఆదేశించింది. నాణ్యతలేని నెయ్యి సరఫరా చేయడం వెనుక మరీ న్యాయమూర్తి ఆదేశాలతో తదుపరి సిట్ చర్యలకు సిద్ధమవుతోంది. కల్తీనెయ్యి సరఫరా చేసిన బాగోతంలో రానున్న రోజుల్లో కీలకంగా వ్యవహరించిన కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రను తేల్చేయనుంది. గతంలోనే టిటిడికి తిరుమల లడ్డూలకు అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీసంస్థల యాజమాన్యం

## విజయవాడ టు తిరుపతి కొత్తగా వందేభారత్

**విజయవాడ, నవంబర్11:**విజయవాడ నుంచి తిరుపతికి ఇకపై నాలుగున్నర గంటలే ప్రయాణ సమయం పట్టనున్నది. ఆ దిశలో విజయవాడ, తిరుపతి బెంగుళూరు మధ్యనడిచే వందేభారత్ రైలు అందుబాటులోకి రానున్నది. విజయవాడ బెంగళూరు మధ్య నడిచే వందే భారత్ రైలు ప్రతిపాదనలు గత మే నెలలోనే సిద్ధం అయ్యాయి. ఈ నెలాఖరులో ఈవందేభారత్ రైలు ప్రారంభంకానుంది. విజయవాడ నుంచి బెంగ ళూరుకు కేవలం తొమ్మిది గంటల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 8 బోగీలు, 7 ఏసీ చైర్కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్కార్ కలిగిన బెంగళూరు ట్రెయిన్ తిరుపతి వెళ్లేభక్తులకూ ఉపయోగపడనుంది. విజయవాడ బెంగళూరు ఈ వందే భారత్ ట్రైన్ మంగళవారం మినహా మిగతా అన్ని రోజుల్లో అందు బాటులో ఉంటుంది. ప్రయాణీకులకు తక్కువ సమయంలో సౌకర్యవంతమైన >>2



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా ముందుకు - ములుగు జిల్లాలో



**హైదరాబాద్, నవంబర్11:**పేదలకు స్వంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ములుగు జిల్లాలో వేగంగా ముందుకు సాగుతోంది. ప్రతి వారం ఒక రోజు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి, పనులు ఎంతవరకు పూర్తయ్యాయో ఆధారంగా బిల్లులు విడుదల చేస్తుండటంతో, లబ్ధిదారులు నిర్మాణాలను త్వరిత గతిన తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో ములుగు జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడంవిశేషం. జిల్లా పనితీరును అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ మరియు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌కు ప్రశంసపత్రాలను పంపింది. జిల్లాలో ఇప్పటివరకు కేటాయించిన ఇళ్ల సంఖ్య:మొత్తం 4,578 ఇళ్లు ములుగు జిల్లాకు రెండు దఫాలలో ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటి విడత: 754 ఇళ్లురెండో విడత: 3,824 ఇళ్లు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని మోడల్ విలేజ్ గా ఎంపిక చేసి అక్కడ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం 4,503 ఇళ్ల పనులు విస్తృతంగా జరుగుతున్నాయి. మరిన్ని వెయ్యి ఇళ్లకు అవకాశం ఇటీవలి దరఖాస్తుల పరిశీలన అనంతరం, జిల్లాకు మూడో విడతలో మరో 1,000 ఇళ్లు మంజూరయ్యే అవకాశంఉంది. అధికారులు గ్రామాలకు వెళ్లి లబ్ధిదారుల అర్హతలనుధృవీకరించిజాబితాను సిద్ధం చేశారు. ఆమోదం త్వరలో వచ్చే అవకాశం అధికారులు తెలిపారు. నిర్మాణాల పురోగతి (జిల్లా స్థాయి వివరాలు)నిర్మాణ దశపూర్తి అయిన ఇళ్ల సంఖ్య బేస్మెంట్ పూర్తయినవి 3388 >>2

## 8.54 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు..

>> ఆయన వివరించారు.కీలకమైన నవంబర్ నెల, సమన్వయ కృషి సమీక్ష ముగింపు సందర్భంగా ఇద్దరు మంత్రులు నవంబర్ నెలను పంటలొనుగోళ్లకు అత్యంత కీలకమైన నెలగా పేర్కొన్నారు.తదుపరి నాలుగు వారాల్లో మొత్తం ధాన్యం కొనుగోళ్లలో 55 శాతం జరగనుందని,అందువల్ల అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రలక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ప్రతిగింజ,చెల్లించిన ప్రతి రూపాయి రైతుల పట్ల తమ నిబద్ధతను ప్రతిబింబిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై రేవంత్ రెడ్డి సీరియస్

>> బాధ్యతలను విభజించారు. ముఖ్యంగా వృద్ధులు,దివ్యాంగులు, నడవలేని వారికి వాహన సదుపాయం కల్పించాలని ఆదేశించారు.ఓటింగ్ రోజు సెలవు కాబట్టి ఇంట్లో ఉండకూడదు; ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించాలి" అని సీఎం సూచించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రేవంత్ రెడ్డి, ప్రచార కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించారు.ప్రతి డివిజన్‌కు ఇద్దరు మంత్రులను నియమించి, ప్రచారం సమన్వయం చేశారు.జూమ్ మీటింగ్‌లు,ర్యాలీలు,రోడ్ షోలు ద్వారా ప్రజలతో మమేకమయ్యారు.క్షేత్రస్థాయి సర్వేల ఆధారంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.చివరి ఓటు వరకు ఫోకస్ రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పిన "చివరి ఓటు పడేంత వరకు నిర్లక్ష్యం వద్దు"అన్న ఆదేశం ఇప్పుడు పార్టీ నాయకులకు మంత్రవాక్యంగా మారింది. ప్రతి పోలింగ్ బూత్‌లో నేతలు,కార్యకర్తలు,వాలంటీర్లు సమన్వయంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు.మొత్తానికి,జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మక పోరాటంగా మారింది,సీఎం రేవంత్ రెడ్డి నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు అందరూ చివరి ఓటు పడే వరకు కట్టుదిట్టంగా పని చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా ముందుకు - ములుగు జిల్లాలో

>> గోడల నిర్మాణం పూర్తైనవి1105 స్లాబ్ వరకు వచ్చినవి383 అధికారుల వ్యాఖ్య:లబ్ధిదారులు ఇళ్ల పనులను వేగంగా చేపడుతున్నారు. బిల్లుల చెల్లింపులో ఆలస్యం లేకుండా,ప్రతి వారం ఒక రోజు చెల్లింపు నిర్వహిస్తున్నాం.అన్ని ఇళ్లు సమయానికి పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం" అని జిల్లా అధికారులు తెలిపారు.

## కల్తీనెయ్యిలో కీలకం గత టిటిడి బోర్డు పెద్దలే!

>> టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యి సరఫరా చేయడం వెనుక కీలక వ్యక్తులు పట్టుకోవడం సిట్కు సాహసంతో కూడిన విషయం.గత టిటిడి బోర్డు పెద్దలు,మాజీ అధికారుల అరెస్ట్ తప్పదనేది తెలుస్తోంది.ఈ వారంలో సిట్ దర్యాప్తు, ఎవరిని పిలిచి అరెస్ట్ చేయనుందనేది టిటిడిలో హాట్‌టాపిక్గామారింది.కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలోఅసలుసూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో కార్యాచరణ సిద్ధం చేసుకొంటున్నారు.

## విజయవాడ టు తిరుపతి కొత్తగా వందేభారత్

>> సేవలువిజయవాడలో తెల్లవారు జామున 5.15 గంటలకు బయలుదేరి తెనాలి, ఒంగోలు నెల్లూరు మీదుగా ఉదయం 9.45 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అదే విధంగా చిత్తూరు,కాట్పాడి జంక్షన్,కృష్ణరాజపురం మీదుగా బెంగళూరు (ఎస్ఎంవిటీ)కి మధ్యాహ్నం 2.15గంట లకు చేరుతుంది.అంటే తిరుపతి వెళ్లే యాత్రికులు కేవలం నాలుగున్నర గంటల్లోనే విజయవాడ నుంచి చేరుకోవచ్చు. అదే విధంగా తిరుగు ప్రయాణంలో ఈ ట్రైన్ (20712) బెంగళూరులో మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి కృష్ణరాజపురం,కాట్పాడి,జంక్షన్,చిత్తూరు మీదుగా సాయంత్రం 6.55గంటలకు తిరుపతి చేరుకుంటుంది.నెల్లూరు,ఒంగోలు,తెనాలి మీదుగా రాత్రి 11.45గంటలకు విజయవాడ చేరుకుంటుంది.విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లాలంటే ఇప్పటివరకు మచిలీపట్నం యశ్వంతపూర్ కొండవీడు ఎక్స్ ప్రెస్" మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంది. ఈ ట్రెయిన్ వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తుంది.ఈ నేపథ్యంలో త్వరలో రాబోయే వందే భారత్ ట్రైన్తో తక్కువ సమయంలోనే తిరుపతి సహా,నెల్లూరు,బెంగళూరు చేరుకోవచ్చు.విజయవాడ నుంచి మరో వందేభారత్ పట్టాలెక్కనుంది. ఇప్పటికే విజయవాడ నుంచి చెన్నై వరకు నడుస్తున్న వందేభారతు తాజాగా గుడివాడ, భీమవరం లో హాల్ట్ సౌకర్యం కల్పిస్తూ నర్సాపురం వరకు పొడిగించారు. తాజాగా విజయవాడ తిరుపతి బెంగళూరు రైలు ఈ నెలాఖరున ప్రారంభం కానుంది.

## సినీఫక్కీలో గంజాయి పట్టివేత: ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు



**తిరుమల,నవంబర్11:**తిరుపతి జిల్లాలో చంద్రగిరి పోలీసులు తమ సమర్థత,చాకచక్యాన్ని ప్రదర్శిస్తూ 32 కిలోలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఈ పట్టివేతలో కృషి చేసిన అధికారులను అభినందిస్తూ రివార్డులను ప్రకటించారు.పనపాకం పంచాయతీ,తువ్వచేనుపల్లి జాతీయ రహదారి వద్ద ప్రత్యేక తనిఖీల్లో ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.డాగ్‌స్క్వాడ్‌తో రహస్య అరల గుర్తింపు తమిళనాడుకు చెందిన పొన్నుస్వామి సెల్వరాజ్ (43) ఒరిస్సా నుంచి గంజాయిని తన కారులో అత్యంత పకడ్బందీగా దాచుకుని తరలిస్తున్నాడు.పోలీసుల సాధారణ తనిఖీలో ఈ గంజాయి బయటపడలేదు.అయితే,తమకు లభించిన విశ్వసనీయ సమాచారంతో సంతృప్తి చెందని పోలీసులు,మరోమారు పోలీస్ డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేయించారు.ఈ క్రమంలో, కారు డాష్ బోర్డ్,గేర్‌బాక్స్,టైర్ స్టెప్ భాగాలలో దాచిపెట్టిన గంజాయిని జాగిలం కనిపెట్టింది.తనిఖీ చేయగా,32.730 కిలోల (27 ప్యాకెట్లు) గంజాయి బయటపడింది. నిందితుల అరెస్ట్,ఎస్పీ హెచ్చరికకారు నడుపుతున్న పొన్నుస్వామి సెల్వరాజ్‌తో పాటు, శివగంగై జిల్లాకు చెందిన కలనివాసల్‌ను పోలీసులు అరెస్ట్ చేసి,గంజాయితో పాటు 2 మొబైల్స్‌ను సీజ్ చేశారు.గంజాయి అక్రమ రవాణా,నిల్వ,వినియోగం,విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు.పాఠశాలలు,కళాశాలల పరిసరాలకు మత్తు పదార్థాల సరఫరాకు పాల్పడితే తీవ్రమైన సెక్షన్లతో కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## తుపాను నష్టం అర్థం చేసుకున్నాం.. కేంద్రానికి నివేదిస్తాం

**విజయవాడ,నవంబర్11:**మొంథా తుఫాను కారణంగా ప్రకాశం జిల్లాకు కలిగిన నష్టాన్నిఅర్థం చేసుకోగలమని కేంద్రప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయిబృందం భరోసా ఇచ్చింది.క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చింది.వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులతో కూడిన ఈ కమిటీ సోమవారం జిల్లాలో పర్యటించింది.కేంద్ర బృందం పరిశీలనలు కేంద్ర బృందంలోపి.పౌసుమిబసు,మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయిభగీరథతో పాటురాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఉన్నారు. ఒంగోలుకు చేరుకున్న బృందానికి కలెక్టర్ పి.రాజాబాబు స్వాగతం పలికారు.జిల్లాలో వ్యవసాయం,రోడ్లు,ఇరిగేషన్ ప్రాజెక్టులు,పంచాయతీ రాజ్ రోడ్లు,విద్యుత్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఒంగోలు నగరంపై తుఫాను చూపిన తీవ్ర ప్రభావాన్ని కలెక్టర్ వివరించారు.నష్టాన్ని తెలిపే ఫోటో ప్రదర్శన,తుఫానుకు ముందు,తర్వాత పరిస్థితిని వివరించే వీడియోను కేంద్ర బృందం వీక్షించింది.అనంతరం బృందం అల్లూరు,కొప్పోలు ప్రాంతాల్లోని రొయ్యల చెరువులు మరియు వరిపొలాలను సందర్శించింది.నాగులు ప్పల పాడులో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించింది. వరిదుబ్బులు కుళ్లిపోవడం,పత్తి పంటలకు



వేర్లలో ఫంగస్ వ్యాపించడం వలన మరో పంట వేసే అవకాశం కూడా లేదని రైతులు తమఆవేదనవ్యక్తం చేశారు.సంక్రాంతికి పంట చేతికొచ్చేదని, కానీ పరిస్థితి తారుమారైందని వారు వాపోయారు.ప్రజాప్రతినిధుల వినతులుఒంగోలు శాసన సభ్యులు దామచర్లజనార్దన్‌రావు,ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ కేంద్ర బృందానికి నష్టం వివరాలు తెలిపారు.అల్లూరు చెరువు కట్టకు గండి పడే ప్రమాదం ఏర్పడినప్పుడు,జిల్లా యంత్రాంగం అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తెచ్చినతీరును అధికారులు వారికి వివరించారు. ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్,రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజా సంఘాల నాయకులు కూడా కేంద్ర బృందాన్ని కలిసి,జిల్లాకు జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు.

# అభివృద్ధికి బాటలు వేద్దాం యేటా 25 వేల చెరువులు పునర్నిర్మాణం



**విజయవాడ,నవంబర్11:** ఎవర్షపు నీటిని ఒడిసి పడదాం.జీవనా ధారం పెంచుదాం అని కేంద్ర కమ్యూని కేషన్లు,గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రిడా.పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.వాటర్ షెడ్ మహోత్సవై రెండు రోజుల జాతీయ సదస్సు గుంటూరులోని ఓ హోటల్లో సోమవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్లు,గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గుంటూరులో మూడవ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి విజన్ తో ఆ పథకాలను చక్కగాఉపయోగించుకుని దేశంలోనే ఆదర్శంగా ఉండాలని,ముందు వరసలో నిలబడాలనే ఆశయంతో అడుగులు వేస్తున్నామనిచెప్పారు.అబివృద్ధికి మన రాష్ట్రం,మన ప్రాంతం నుండి మంచి భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నానని తెలిపారు.జులై నుండి సెప్టెంబర్ వరకు మంచి వర్షాలు కురుస్తాయని,ఆ వర్షపు నీటిని ఒడిసి పట్టి అభివృద్ధికి,జీవనోపాధికి అడుగులు వేయాలని పేర్కొన్నారు.ప్రతి ఏడాది 1700 క్యూబిక్ మీటర్ల నీటి అవసరం ఉందని గుర్తించడం జరిగిందని,అంతకంటే తక్కువ నీరు ఉంటే నీటి కొరతగా పరిగ ణించడం జరుగుతుందని అన్నారు.నీటి భద్రత జాతీయ భద్రతగా ప్రధాని పరిగణిస్తున్నారని తెలిపారు.ఇందుకు గాను వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు.ప్రతి గ్రామంలో నీటి అవగాహన కార్యక్రమాలపై దృష్టినీటిని సద్వినియోగం చేసుకోవడం వల్ల వివిధ రంగాల్లో ఆరు రెట్ల ఉత్పాదకత సాధించవచ్చని చెప్పారు. రెండు, మూడు పంటలు వేసుకునే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కనీసం మూడు మీటర్ల పెరుగుదల ఉంటుందని అన్నారు. 2021 నుంచి 26 సంవత్సరం వరకు వాటర్ షెడ్ 2.0ను రూ.13 వేల కోట్లతో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సమీకృత విధానంలో చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు మేథోమదనం జరగాల్సిన అవసరం ఉందని వివరించారు. శాఖల మధ్య సమన్వయం. సహకారం అవసరమని, అలా కాకపోతే అమలులో జాప్యం జరిగే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రజలకు, సమాజానికి అవగాహన లేకపోవడం వలన ప్రయోజనాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన పనులు నిర్వహణ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరాన్ని గుర్తుచేశారు. వాటర్ షెడ్ పథకాల అమలు ప్రాధాన్యతను నొక్కి చెపుతూ కరువు తాండవించే ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత అవసరం అన్నారు. ప్రతి ఏడాది కనీసం 25 వేల వరకు చెరువులు పునఃనిర్మాణం చేయుట వరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యం, సమన్వయం, అవగాహనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, జీవనోపాధులకు బాటలు వేయ వచ్చని అన్నారు. వెంగళాయపాలెంలో వాటర్ షెడ్ మహోత్సవ్ లో భాగంగా అమృత్ సరోవర్ క్రింద 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును ఆహ్లాదకరంగా తయారు చేయడమే కాకుండా. చుట్టూ చక్కటి ఉద్యాన వనంగా తీర్చిదిద్దడం జరి గిందని, చిన్నారులకు క్రీడా పరికరాలను, యోగ, వ్యాయామం చేయుటకు అనుగుణంగా పనులను చేపట్టామని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.ప్రజల భాగస్వామ్యంతో చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం కేంద్ర ప్రభుత్వ భూ సంస్కరణల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ ప్రభుత్వం దేశంలో నలుమూలలకు నీటి వసతులు కల్పనకు వాటర్ షెడ్ ద్వారా నిధులు సమకూర్చుతుంద న్నారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. కొన్ని రాష్ట్రాలు త్వరగా మంచి పనులు పూర్తి చేస్తున్నాయని ప్రశంసించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నీటి వసతులను పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్స్యూరింగ్ వాటర్ సెక్యూరిటీ,నర్చరింగ్ వేస్ట్ లాండ్,ఎంపవరింగ్ రూరల్ లైవ్లి హుడ్స్ రాజస్థాన్ అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా,కేంద్ర గ్రామీణ అభి వృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి,జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె.షణ్ముఖ కుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత హాజరు ఇవ్వాలన్న మినహాయింపు : హైకోర్టు

**విజయవాడ,నవంబర్11:**జగన్ అభ్యర్థనపై కౌంటరు దాఖలు చేయండి సిబిఐకి హైకోర్టు ఆదేశాలు.విజయవాడ : వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న వైఎస్ జగన్ అభ్యర్థనపై కౌంటరు దాఖలు చేయాలని సీబీఐని హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆదేశించింది.గత నెలలో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది.అయితే యూరప్ నుంచి వచ్చిన తర్వాత ఈనెల 14 వరకూ వ్యక్తిగతంగా వచ్చి పర్యటన వివరాలు తెలపాలని జగన్కు సీబీఐ కోర్టు షరతు విధించింది.యూరప్ వెళ్లి వచ్చిన జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు.తాను కోర్టుకు వస్తే భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేయాల్సి వస్తుందని తెలిపారు.యూరప్ పర్యటనకు వెళ్లి వచ్చాక అందుకే హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు అనుమతివ్వాలని కోరారు.జగన్ అభ్యర్థనపై స్పందించాలని సీబీఐని ఆదేశిస్తూ న్యాయస్థానం విచారణను రేపటికి వాయిదా వేసింది.యూరప్ పర్యటనకు వెళ్లి వచ్చాక కోర్టులో హాజరు



కావాలన్న ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని కోరుతూ అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడైన వైఎస్ జగన్ గత గురువారం హైదరాబాద్ సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు.అక్టోబరు 1 నుంచి 30లోగా 15 రోజులపాటు జగన్ యూరప్ పర్యటన నిమిత్తం సీబీఐ కోర్టు అనుమతి ఇస్తూ వెళ్లే ముందు పర్యటన వివరాలు,ఫోన్ నంబరు,ఈమెయిల్ వివరాలు సమర్పించాలన్నారు


## పోలీసుల తీరుపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్11:**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆమె బోరబండ పోలింగ్ బూత్‌ను సందర్శించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్రంగా స్పందించారు.నేను అభ్యర్థిని, కానీ నన్ను అనుమతించకపోవడం ఎలా సమంజసం?అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నేతలకు అనుమతి – అభ్యర్థికి నిరాకరణ మాగంటి సునీత మాట్లాడుతూ,స్థానికులు కాని కాంగ్రెస్ నాయకులను లోపలికి పంపిస్తున్నారు.కానీ నాకు,అంటే పోటీ చేస్తున్న అభ్యర్థికి అనుమతి ఇవ్వడం లేదు.ఇది పూర్తిగా వివక్షత"అని మండిపడ్డారు.ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో సమాన హక్కులు అందరికీ ఉండాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉదయం 9 గంటల వరకు 10శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికలఅధికారులు తెలిపారు. కొంతమంది పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లుక్యూలో నిలబడితమ ఓటుహక్కును వినియోగిస్తున్నారు. మధ్యాహ్నం తర్వాత ఓటింగ్ శాతం పెరగవచ్చని అంచనా.ఎన్నికల అధికారులు స్పందన ఎన్నికల అధికారులు ఈ ఘటనపై సమాచారం తీసుకొని, పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతి భద్రతలను కాపాడే క్రమంలో పోలీసులు కొన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు.అయితే అభ్యర్థులకు ప్రవేశం నిరాకరించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. మాగంటి సునీత పోలీసులపై చేసిన వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.నెటిజన్లుదీనిపైమిశ్రమస్పందనలువ్యక్తంచేస్తున్నారుకొందరుసునీతకు మద్దతు తెలుపుతుండగా,మరికొందరు పోలీసుల చర్యలను సమర్థిస్తున్నారు.

## 70,000 మంది భారతీయులకు రష్యాలో ఉద్యోగావకాశాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 11:**భారత్-రష్యా సంబంధాల్లో మరో కీలక మలుపు తిరిగింది.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ తొలి వారంలో భారత్ పర్యటనకు రానుండగా,ఇరు దేశాల మధ్య చారిత్రాత్మక వలస ఒప్పందం కుదిరే అవకాశం ఉంది.ఈ ఒప్పందం ద్వారా రష్యాలో భారత నిపుణులు మరియు నైపుణ్య కార్మికులకు దాదాపు70,000ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.రష్యా ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక దేశంగా ఎదుగుతోంది.నిర్మాణ,టెక్స్టైల్,ఇంజనీరింగ్,ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో నైపుణ్య సిబ్బంది కొరత ఉండడంతో,భారతీయుల సేవలను కోరుకుంటోంది.ఈ కొత్త ఒప్పందం అమల్లోకి వస్తే, రష్యాలో పనిచేస్తున్న భారతీయుల హక్కులు చట్టపరమైన రక్షణ పొందుతాయి.భారతీయుల సమస్యలు పునరావృతం కాకుండా అదేవిధంగా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పారదర్శకంగా ఉంచేదిశగా ప్రభుత్వాలు కఠినచర్యలు చేపడుతున్నాయి.ఇండియన్ బిజినెస్ అలయన్స్ ఈ ఒప్పందాన్ని హర్షించింది.భారతదేశం అత్యంత ప్రతిభావంతమైన మానవ వనరులు కలిగిన దేశం.రష్యా ప్రస్తుత దశలో ఇలాంటి నైపుణ్య కార్మికులు అత్యవసరం.ఈ ఒప్పందం ఇరు దేశాలకూ లాభదాయకం అవుతుంది,అని ఐబీఏ అధ్యక్షుడు సమ్మీ మనోజ్ కొత్వానీ పేర్కొన్నారు.గతంలో నకిలీ రిక్రూటింగ్ ఏజెంట్ల చేత మోసపోయిన భారతీయుల సమస్యలు పునరావృతం కాకుండా,ఐబీఏ ఈసారి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.



## ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు

**హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంగళవారం ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ,ప్రజలకు డబ్బులు పంచుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు అక్రమాలకు పాల్పడుతుంటే ఊరుకుంటున్నారని ఎన్నికల సంఘం అధికారులను,పోలీసులను బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.బూత్121లో ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ హల్చల్ జూబ్లీహిల్స్ సిద్ధార్థ్ బూత్121లో వైరా కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ హల్చల్ చేశారు.వీడియో తీస్తున్న మీడియా ప్రతినిధులతో గొడవకు దిగారు.కాసేపటి తర్వాత కారులో అక్కడ నుంచి రామ్‌దాస్ నాయక్ జారుకున్నారు.ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఎంఐఎం నాయకులు తిరిగారు.తన అనుచరులతో కలిసి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ హల్చల్ చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలు తమపై దాడి చేసేందుకు వస్తుంటే, పోలీసులు వాళ్లకి సహకరిస్తున్నారని మండిపడ్డారు సునీత.

## మేడ్చల్‌లో చలి తీవ్రత పెరిగింది - కొండాపూర్‌లో 12.9



**హైదరాబాద్,నవంబర్11:** మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా చలితీవ్రత రోజురోజుకీ పెరుగుతోంది. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతుండటంతో ప్రజలుజలుబు,దగ్గు,జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా ఉదయం,రాత్రి వేళల్లో గాలులు తీవ్రంగా వీచి చలి మరింతగా అనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ సెంటర్ గ్రానులర్ రిపోర్ట్ ప్రకారం,మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో అత్యల్పంగా 12.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.ఇది రాష్ట్రంలోనే తక్కువగా నమోదైన ఉష్ణోగ్రతల్లో ఒకటి.పెరగనున్న చలి..ఈరోజు నుంచి జాగ్రత్త! చలితో వణికిన పరిసర గ్రామాలు కొండాపూర్‌తో పాటుఘట్కేసర్,దేవరయంజాల,మల్కారం,ఉప్పల్,దూలపల్లి ఫారెస్ట్ ఏరియా, అలియాబాద్ ప్రాంతాల్లో కూడా చలితీవ్రంగా ఉంది.ఉదయాన్నే పొగ మంచుకమ్ముకుని,దృష్టి మందగించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాతావరణ శాఖ ప్రకారం,వచ్చే రెండు రోజులపాటు మినిమం టెంపరేచర్లు ఇంకా తగ్గే అవకాశం ఉంది. ఉత్తర గాలుల ప్రభావంతో రాష్ట్రం అంతటా రాత్రివేళల్లో చలితీవ్రత మరింత పెరగవచ్చని తెలిపింది.ఆరోగ్య నిపుణుల సూచనలు చలికాలంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటూ వైద్యులు సూచిస్తున్నారు.చిన్న పిల్లలు,వృద్ధులు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలని,ఉదయం బయటకు వెళ్లేటప్పుడు వూలెన్ దుస్తులు ధరించాలని సలహా ఇస్తున్నారు.

## మాకు ఇంట్రెస్ట్ లేదు.. పోలింగ్‌పై ఓటర్ల నిరాశక్తి

**హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో ఓటర్లస్పందన నిరాశ కలిగిస్తోంది. ఉదయం 11 గంటల వరకు కేవలం 20.76 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది.ఎన్నికల సంఘం ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ,చాలా మంది ఓటర్లు ఇప్పటికీ ఇళ్లలోనే ఉండటంతో పోలింగ్ కేంద్రాలు వెలవెలబోతున్నాయి.తక్కువ పోలింగ్‌కు కారణాలుబస్తీ ప్రాంతాలు: బస్తీ ప్రాంతాల్లోని ఓటర్లు కొంతమంది బయటకు వచ్చి ఓటు వేస్తుండగా, ఇతర ప్రాంతాల్లో ఓటింగ్ మందకొడిగా ఉంది. సెలవుదినం: కొంతమంది ఓటర్లు ఎన్నికలసెలవు రోజును విశ్రాంతి తీసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.రాజకీయ అనాసక్తి: రాజకీయాలపై ఆసక్తి తగ్గిపోవడం కూడా తక్కువ ఓటింగ్‌కు ఒక కారణంగా నిలుస్తోందని విశ్లేషిస్తున్నారు.ప్రభుత్వ పథకాలు, అభ్యర్థుల వాగ్దానాలు ఉన్నప్పటికీ ఓటర్లలో ఉత్సాహం కనిపించకపోవడం అధికార యంత్రాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు, పార్టీల ప్రయత్నాలు ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు,అభ్యర్థులు నిరంతరం ప్రజలను పోలింగ్ కేంద్రాలకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## కొత్త ఉద్యోగంలో పాత పీఎఫ్ బదిలీ..




**న్యూఢిల్లీ,నవంబర్10:** ఇక పై ఉద్యోగాలు మారేటప్పుడు ఈపీఎఫ్ బదిలీ కోసం ఫారమ్‌లు పూరించాల్సిన అవసరం లేదా యజమాని ఆమోదం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు.ఈపీఎఫ్ఓ కొత్త ఆటోమేటిక్ ఈపీఎఫ్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది.ఇది 2025 నాటికి పూర్తిగా అమల్లోకి రానుంది.ఈ మార్పు ఉద్యోగులకు ఒకపెద్ద ఉపశమనం కలిగించనుంది. ముఖ్యంగా తరచుగా ఉద్యోగాలు మార్చే ప్రైవేట్ రంగ సిబ్బందికి ఈ ప్రక్రియ చాలా సులభం కానుంది.కొత్త ఆటోమేటెడ్ వ్యవస్థ పనితీరు ఇప్పటివరకు ఉద్యోగులు ఫారమ్ 13 నింపి,పాత,కొత్త యజమానుల ధృవీకరణ పొందాల్సి ఉండేది.ఈ ప్రక్రియకు నెలలు పట్టడంతో పాటు,టెక్నికల్ లోపాలు లేదా డాక్యుమెంట్ లోపాల కారణంగా అనేక క్లెయిమ్‌లు తిరస్కరించబడేవి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు,ఈపీఎఫ్ఓ ఆటోమేటెడ్ ట్రాన్స్‌ఫర్ వ్యవస్థను రూపొందించింది.బదిలీ విధానం: ఉద్యోగి కొత్త సంస్థలో చేరిన వెంటనే,అతని యూఏఎన్ ఆధారంగా ఈపీఎఫ్ బ్యాలెన్స్ స్వయంచాలకంగా కొత్త యజమాని ఖాతాకు బదిలీ అవుతుంది.సులభ ప్రక్రియ: దీనికి ఎటువంటి మాన్యువల్ చర్య, డాక్యుమెంట్ అప్‌లోడ్, లేదా యజమాని ఆమోదం అవసరం ఉండదు.యజమాని కొత్త పీఎఫ్ ఖాతాను యాక్టివేట్ చేయగానే,ఈపీఎఫ్ఓ డేటాబేస్ పాత,కొత్త పీఎఫ్ ఖాతాలను ఆటోమేటిక్‌గా మ్యాప్ చేస్తుంది.సమయపాలన: ఈ సిస్టమ్ బ్యాలెన్స్‌ను మూడు నుంచి ఐదు రోజుల్లో ట్రాన్స్‌ఫర్ చేస్తుంది.ఉద్యోగికి ఎస్ఎంఎస్,ఈపీఎఫ్ఓ పోర్టల్‌లో నోటిఫికేషన్ కూడా వస్తుంది.ఆటోమేటిక్ ఈపీఎఫ్ బదిలీ వ్యవస్థ ప్రయోజనాలు ఈ కొత్త వ్యవస్థ వల్ల ఉద్యోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు ఇవి:సమయం ఆదా: నెలలు పట్టే బదిలీలు కేవలం 35 రోజుల్లో పూర్తవుతాయి. అవాంతరాలు లేని ప్రక్రియ: ఫారమ్ 13 లేదా డాక్యుమెంట్ అప్‌లోడ్ అవసరం ఉండదు.వడ్డీ నష్టం లేదు:బదిలీ సమయంలో కూడా ఈపీఎఫ్ బ్యాలెన్స్ పై వడ్డీ కొనసాగుతుంది.పారదర్శకత: ఈపీఎఫ్ఓ సర్వీసులు పూర్తిగా డిజిటల్ దిశగా అడుగు వేస్తాయి.రిటైర్మెంట్ సౌలభ్యం:ఉద్యోగి కెరీర్ మొత్తంలో ఈపీఎఫ్ డబ్బు ఒకే ఖాతాలో కన్సాలిడేట్ అవుతుంది.ఈపీఎఫ్ఓ ప్రధాన లక్ష్యం పేపర్‌లెస్ ,ఫాస్ట్,ట్రాన్స్‌పరెంట్ సర్వీస్‌లను అందించడం.2025 నాటికి ఈ ఆటోమేటిక్ వ్యవస్థ పూర్తిగా అమల్లోకి వస్తుంది.


## తల్లికి వందనం రూ.13వేలు అందలేదా.. ఈ నెల 13 లోపు అప్డేట్




**విజయవాడ,నవంబర్10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం కొన్ని తల్లులకు ఇంకా డబ్బులు జమ కాలేదు.ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోంది.మొదట రూ.15,000ప్రకటించినప్పటికీ,మొదటి విడతలో రూ.13,000 మాత్రమే జమచేయబడింది,మిగిలిన రూ.2,000 స్కూల్ నిర్వహణకు కేటాయించారు.ప్రథమ, ద్వితీయ విడతలలో డబ్బులు జమ చేయబడినప్పటికీ,కొందరికిఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.ఈ సందర్భంలో ప్రభుత్వం తల్లులకు మరో అవకాశం ఇచ్చింది.పెండింగ్ డబ్బు కోసం తల్లులు తమ బ్యాంక్ వివరాలను సరిచూసుకొని నవంబర్ 13, 2025 లోపు అప్‌డేట్ చేయాలి.బ్యాంక్ మరియు ఆధార్ లింక్ ముఖ్యత తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు పొందడానికి తల్లుల బ్యాంక్ ఖాతాలు ఆధార్‌తో అనుసంధానించడంతప్పనిసరి.బ్యాంక్ ఖాతా నంబర్ లేదా కోడ్ మారితే,దగ్గరలోని గ్రామ/వార్డు సచివాలయాలు లేదా బ్యాంక్ శాఖను సంప్రదించి వివరాలను సరిచేయవచ్చు. తల్లులు లింకింగ్ విజయవంతమై ఉందో లేదో మీసేవా కేంద్రాలు లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చు.పథకానికి అర్హుల జాబితాలోపేరు ఉందో లేదో తెలుసుకోవాలంటే, వెబ్‌సైట్‌లో తల్లికి వందనం ఎంపిక చేసి,ఆధార్ నంబర్,క్యాప్చా నమోదు చేసి,ద్వారా వివరాలను చూడవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది జూన్ నెలలోఅమలు చేసింది.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు జమ చేసింది.వాస్తవానికి రూ.15వేలు ఇస్తామని ప్రకటించినా రూ.13వేలు వార్డుసచివాలయాల్లో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.




# కోచ్‌లు అప్‌డేట్ కావాలి:గంభీర్




**న్యూఢిల్లీ,నవంబర్ 11:** టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ టీ20 ఫార్మాట్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆయన అభిప్రాయం ప్రకారం,టీ20ల్లో ఎన్నిపరుగులు చేశామనేది ముఖ్యం కాదని,ఎంత ప్రభావం చూపించామనేదే కీలకమని చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 21తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.ఈ విజయం నేపథ్యంలో గంభీర్.బీసీసీఐ టీవీతో మాట్లాడాడు.ప్రపంచకప్‌కు మూడు నెలల సమయం మాత్రమే ఉందని ఆటగాళ్లంతా సిద్ధంగా ఉండాలని సూచించాడు.కాలంతో పాటు టీ20 క్రికెట్ కూడా మారుతుందని,కోచ్‌లు కూడా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డాడు.శ్రీలంకలో నేను హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టిన తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకే ఐడియాలజీతో ఉన్నాను.ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదు.ఓపెనర్లను మినహాయిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్‌కు అంతగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదు.ఓపెనర్లు మినహా మిగతా బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు ఉంటాయి.ఎందుకంటే టీ20 క్రికెట్‌లో పరుగులు ఎన్ని చేశామనేది ముఖ్యం కాదు.ఎంత ప్రభావం చూపించామనేదే కీలకం.జనాలు కొన్నిసార్లు పరుగులు,ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు.ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్నితప్పుగాలెక్కిస్తారు. టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది. 120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి. అందుకే మేం తొలి రోజు నుంచే అందుకు తగిన బ్యాటింగ్ ఆర్డర్‌ను ఎంచుకున్నాం.ఈఆటను కూడామేం అదేవిధంగా ఆడాలనుకుంటున్నాం.జనాలు కొన్నిసార్లు పరుగులు, ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు.తప్పుగా లెక్కిస్తారు.టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది.120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి.అందుకే మేం తొలిరోజు నుంచే అందుకుతగినబ్యాటింగ్ఆర్డర్‌ను ఎంచుకున్నాం. ఈ ఆటను కూడా మేం అదే విధంగా ఆడాలనుకుంటున్నాం. ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే మేం టీ20ల్లో మేం సగటు, స్ట్రైక్‌రేట్‌ల గురించి ఆలోచిస్తూ ఆడాలనుకోవడం లేదు. ఏ పరిస్థితిలో ఏ ఆటగాడు ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే మేం ఆలోచిస్తున్నాం. ఇది ఈ జట్టుకు చాలా ముఖ్యమైనది.నా అభిప్రాయం ప్రకారం కాలంతో పాటుటీ 20క్రికెట్ మారుతుంది.కోచ్‌లు మారకపోతే ఆటలోవెనుకబడిపోతాం.టీ20 క్రికెట్‌లో మేం కాలానికి ముందే ఉండాలనుకుంటున్నాం. మా కుర్రాళ్లు ఈ ఆలోచనకు బాగా అలవాటు పడ్డారు. వారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు.భారత జట్టులో అద్భుతమైన ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఈ రకమైన స్పిన్ ఆల్‌రౌండర్ల లగ్జరీ ఏ జట్లకు ఉంది.విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పేస్ ఆల్‌రౌండర్ల లగ్జరీ మనకు దొరకదు.గతంలో చాలాసార్లు ఆరోబౌలింగ్ ఆప్షన్ కానీ విదేశీ జట్లు మన దేశానికి వచ్చినప్పుడు అక్షర్,వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారు.వారు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలరు.కేవలం బ్యాటర్‌గా కూడా జట్టులో కొనసాగగలరు.ఇదిజట్టుకు కలిసొచ్చేఅంశం.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ చాలా కీలకమవుతారు.వారికి ఉన్న నైపుణ్యాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు.ఈ కారణంతోనే వాషింగ్టన్ సుందర్‌కు గత 78 నెలలుగా జట్టులో అవకాశం ఇవ్వడం జరిగింది.ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదో స్థానంలో అక్షర్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్‌లోనూ రాణించగలడు.పవర్ ప్లే,మిడిల్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేస్తాడు.బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం ఎప్పుడూ మంచిదే. గతంలో చాలా సార్లు ఆరో బౌలింగ్ఆప్షన్ గురించిఎక్కువ చర్చజరిగేది.కానీ ఇప్పుడుమాకు 78 బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి.ఇలాంటి ప్లేయర్లు ఉండటం జట్టుకుమంచిది.వారి సంఖ్యపెరుగుతూ ఉంటే భారతక్రికెట్‌కు తిరుగుండదు.అని గంభీం చెప్పుకొచ్చాడు.



# మా తండ్రి చనిపోలేదు: ఈషా డియోల్

**బాలీవుడ్,నవంబర్11:** బాలీవుడ్ సీనియర్ నటుడు,యాక్షన్ కింగ్‌గా పేరుగాంచిన ధర్మేంద్ర (89) ఆరోగ్యం విషమించిందన్న వార్తలు అభిమానుల్లో ఆందోళన కలిగించాయి.గత వారం రోజులుగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా,తాజాగా ఆయన్ని ముంబైలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. ఆయనకు శ్వాససమస్యలు తలెత్తడంతో వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచిచికిత్స అందిస్తున్నారు.అయితే,ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ధర్మేంద్ర మృతి చెందారు" అనే వార్తలు వేగంగా వైరల్ అయ్యాయి.ఈ నేపథ్యంలో ఆయన మరణించారంటూ మంగళవారం వార్తలు వ్యాపించడంతో ఆయన కుమార్తె,నటి ఈషా డియోల్ తీవ్రంగా స్పందించారు.ఈ వార్తలను ఖండిస్తూ,తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు."మీడియా అనవసరమైన ఆత్రుతతో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది.నాన్న ఆరోగ్యం నిలకడగాఉంది,ఆయనకోలుకుంటున్నారు.దయచేసిమాకుటుంబానికప్రైవసీఇవ్వాలనికోరుతున్నాం.నాన్న త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు"అని ఈషా డియోల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ పోస్టుకు ఆమె కామెంట్స్ సెక్షన్‌ను కూడా డిసేబుల్ చేశారు.




## ఆంధ్రా కింగ్ తాలూకా సాంగ్ రిలీజ్

**టాలీవుడ్,నవంబర్11:** యూత్ ఫుల్ ఎనర్జీతో కూడిన హీరో రామ్ పోతినేని మరోసారి తన స్టైలిష్ మాస్ అటిట్యూడ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యాడు.ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా ఈనెల నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.ఈ సినిమా చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి.యువతను టార్గెట్ చేస్తూ పూర్తి ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను మేకర్స్ తెరకెక్కిస్తున్నారు.సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ వేగం పెంచిన చిత్రబృందం వరుస అప్డేట్లు విడుదల చేస్తోంది.ఇప్పటికే రెండు పాటలు మంచి రెస్పాన్స్ అందుకున్నాయి.తాజాగా, మేకర్స్ ఫస్ట్ డే ఫస్ట్ షో అనే థర్డ్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు.ఈ పాటలో హీరో రామ్ తన స్టైల్,డ్యాన్స్ మూవ్స్‌తో అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఈ ప్రోమో ఇప్పటికే వైరల్‌గా మారింది.థియేటర్ ముందు మాస్ ఫ్యాన్స్‌తో కలసి హీరో రామ్ స్టెప్పులు వేస్తూ కనిపించే ఈ సన్నివేశం ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది.పూర్తి వీడియో సాంగ్ నవంబర్ 28న రిలీజ్ కానుందని చిత్ర యూనిట్ ప్రకటించింది.

# పెద్ది సినిమాలోని చికిరి సాంగ్‌పై స్పందించిన ఆర్జీవీ

**టాలీవుడ్,నవంబర్11:** పెద్ది సినిమా నుంచి తాజాగా విడుదలైన చికిరి చికిరి పాటపై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందిస్తూ,రామ్ చరణ్ నటనపై ప్రశంసల వర్షం కురిపించారు.చాలా కాలం తర్వాత చరణ్ తన అసలైన,సహజమైన రూపంలో కనిపించాడని వర్మ పేర్కొన్నారు.సినిమా ప్రతి విభాగం హీరోను మెరుగుపరచడానికే ఉంటుంది.చరణ్ ఈ పాటలో చూపించిన ఆవేశం, ఎనర్జీ,సహజత్వం అద్భుతం.ఇది ఆయన కెరీర్‌లోనే ఒక అత్యుత్తమ ప్రదర్శన"అని ఆయన సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు.అలాగే దర్శకుడు బుచ్చిబాబుపైనా ఆర్జీవీ ప్రశంసలు కురిపించారు.ఒక స్టార్ తన చుట్టూ ఉన్న తళుకుబెళుకుల మధ్య కాదు, సహజత్వంలోనే ప్రకాశిస్తాడు.నువ్వు ఆ అంశాన్ని అద్భుతంగా చూపించావు.పెద్ద సెట్స్ లేకుండా,హీరోపై ఫోకస్ ఉంచి మేజిక్




సృష్టించావు" అని ఆయన చెప్పారు.ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ పాట విడుదలైన గంటల్లోనే లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లోకి చేరింది.రామ్ చరణ్ పాన్‌ఇండియా ఇమేజ్‌ను మరింత బలపరుస్తూ,పెద్దిపై అంచనాలను ఈ వ్యాఖ్యలు మరింత పెంచేశాయి.

# ఓటు హక్కు వినియోగించుకున్న గోపీచంద్




**హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో ఓటింగ్ వేడెక్కింది.ప్రముఖ నటుడు గోపీచంద్ హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న మహిళా సమాజం పోలింగ్ కేంద్రంలో తనఓటుహక్కును వినియోగించారు.ఓటువేసిన అనంతరం ఆయనమీడియాకు తనవేలిపైఉన్నసిరాగుర్తుచూపించారు.అదేవిధంగా,నటుడు తనికెళ్ల భరణికూడా యూసఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటువేశారు. మధ్యాహ్నం 1 గంటల వరకు31.94శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులుతెలిపారు.ఉదయం నుంచే ఓటర్లు ఉత్సాహంగా తమఓటు హక్కును వినియోగిస్తున్నారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.తొలిసారిగా ఈ నియోజకవర్గంలో డ్రోన్లసాయంతో పర్యవేక్షణ చేపట్టారు.మొత్తం 136 డ్రోన్లు ఉపయోగించి పోలింగ్ ప్రక్రియపై నిఘా ఉంచుతున్నారు.

# ఓటీటీలో కి డ్యూడ్ సినిమా




**టాలీవుడ్,నవంబర్11:** ప్రేమకథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఇస్తారు.కథలో ఫీల్,ఎమోషన్ ఉంటే యూత్ ఆడియన్స్ ఆ సినిమాను హిట్ చేయడమే కాకుండా భారీ వసూళ్లు రాబడతారు.తాజాగా అలాంటి కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న సినిమా డ్యూడ్.ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్ మరియు మమిత బైజు జంటగా నటించారు.అక్టోబర్ 17న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్‌గా మారింది.కేవలం 35 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం,కొద్ది వారాల్లోనే 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది.కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా,ప్రేమను కొత్త కోణంలో చూపిస్తూ యూత్ మైండ్‌సెట్‌కి దగ్గరగా తెరకెక్కించబడింది.లవ్,ఎమోషన్,ఫ్యామిలీ డ్రామామేళవింపుతో కథముందుకు సాగుతుంది.ముఖ్యంగా హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది.థియేటర్లలో భారీ విజయాన్ని అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ వేదికపైకి రాబోతోంది.తాజా సమాచారం ప్రకారం,డ్యూడ్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.ఈ చిత్రం నవంబర్ 14 నుంచి స్ట్రీమింగ్ కానుంది.దీనికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే విడుదల చేసింది.కథ విషయానికి వస్తే ఒక యువకుడు తన మేనమామ కూతురును ప్రేమిస్తాడు.ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ,ఆమె మనసులో మరొకరు ఉన్నారని తెలుసుకుంటాడు.వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లి చేసుకోవడానికి ఆమె ప్రయత్నించడం,కుటుంబ ఒత్తిడులు ఈ ప్రేమకథలో భావోద్వేగాలకు కొత్త మలుపు తీసుకొస్తాయి.డ్యూడ్ ఇప్పుడు ఐదు భాషల్లో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానుంది. థియేటర్లలోలా,డిజిటల్ ఆడియన్స్‌కీ ఈ మూవీ కనెక్ట్ అవుతుందో లేదో చూడాలి.


# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

**హైదరాబాద్,నవంబర్11:** నేడు యువత సామాజిక మాధ్యమాల బారిన పడి విలువైన భవిష్యత్ని సర్వనాశనం చేసుకుంటూ వున్నారు.కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి.స్నేహితులతోకలిసి ఐపీఎల్లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాతసెల్ఫోన్లో ఆన్లైన్ బెట్టింగ్ యాప్లోకి ప్రవేశించి పందేలు కట్టడం వంటి ఆరోపణలు వినవస్తూ వున్నాయి.ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు.తరువాత పందేల్లో రూ.వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి.తొలుత బంధువులు,తెలిసినవారి వద్ద అప్పులు చేయడం,నగదుకోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ వున్నారు.అరచేతిలో ఇమిడే సెల్ఫోన్లో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది.తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి,జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు.కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు,క్రికెట్ బెట్టింగ్లు,ఓటీటీ ల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపంచేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు.డిగ్రీ,ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్ఫోన్లను ఎక్కువగావాడతారు. తల్లిదండ్రులు కొనిస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ప్లాట్ఫాం,యాప్లలో వీడియోలు చూడటం,నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్ఫోన్ చూస్తూ గడిపేస్తు న్నారు.రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పే పాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తు తాయి. కరోనా లాక్ డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం,ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీ టీలు,యాప్ల చూడటానికి అలవాటుపడ్డారు.ఓటీటీలో కొత్త సినిమాలు,వెబ్ సిరీస్లో అశ్లీల సన్నివేశాలు, సంభా షణలు నేరుగా ప్రసారమవుతున్నాయి.ప్రస్తుతం ఎలాంటి సెన్సార్షిఫ్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు.హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరు గా ప్రసారం అవుతుండటంతో యువత తీవ్రంగా ప్రభావి తమై చెడిపోతున్నారు.విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై దృష్టిసారించలేకపోతున్నారు.తలనొప్పి,కంటి చూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి.యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపో తున్నారు. నైతికవిలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డ దారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలు,



మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటు పడి ఈ దందాలోకి దిగినట్లు పోలీ సుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్ఫోన్లు, ల్యాప్టాప్లు, ట్యాబ్లో సినిమా లు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలె త్తుతున్నాయి. తలనొప్పి, కంటిచూపు సమస్యలు వస్తున్నాయి.మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తుపదా ర్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరా లకు దిగడంచాలా ఆందోళనకరం. ఆన్లైన్ బెట్టింగ్లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యం గా మారింది. ఐపీఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్ లలో యువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ. లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్ఫోన్ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసు కోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణ ఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలావుండాలి.

# భారీగా లేఆఫ్ లను ప్రకటించిన మెటా




మెటా ప్లాట్ఫామ్ లు మరోసారి పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతలు చేపట్టాయి.కృత్రిమ మేధస్సు(ఏఐ)ఆధారిత విభాగాలలో పునర్వ్యవస్థీకరణలో భాగంగా దాదాపు 600 మంద ఉద్యోగులను తొలగించినట్లు కంపెనీ అంతర్గత వర్గాలు వెల్లడించాయి.ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్,వాట్సాప్ వంటి ప్రముఖ ప్లాట్ ఫామ్లను నిర్వహిస్తున్న ఈ టెక్ దిగ్గజం ఆధునాతన ఏఐ పరిశోధన,అభివృద్ధి దిశగా తన వ్యూహాన్ని మలుస్తోంది.ఏఐతో పలు రంగాలపై ప్రభావితం ఈ కోతలు ప్రధానంగా ఏఐ మౌలిక సదుపాయాలు,పరిశోధన, ఉత్పత్తి ఇంటిగ్రేషన్ బృందాలు వంటి విభాగాలను ప్రభావితం చేశాయి.కంపెనీ తన వనరులను మెటా చీఫ్ ఏఐ ఆఫీసర్ అలెగ్జాండర్ వాంగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న సూపర్ ఇంటెలిజెన్స్ పాజెక్ట్స్ వైపు మళ్లిస్తోంది.వాంగ్ ప్రకారం తక్కువ మంది ఉద్యోగులు ఉన్నా, ఎక్కువ ప్రభావం చూపగల వేగవంతమైన బృందాలను నిర్మించడం మెటా ప్రాధాన్య లక్ష్యంగా తెలుస్తోంది.కంపెనీ వర్గాల ప్రకారం,ఈ చర్యలు నిధుల కొరతకు సంకేతం కావు.ఏఐ మోడల్ శిక్షణ ఇది కేవలం పెద్దస్థాయి ఏఐ మోడల్ శిక్షణ,జనరేటివ్ ఏఐ అప్లికేషన్లు, స్మార్ట్ ప్లాట్ఫామ్ ల అభివృద్ధి వంటి అధిక పాధాన్యతగల రంగాలపై దృష్టి కేంద్రీకరించడం కోసం చేపట్టిన వ్యూహాత్మక పునర్వ్యవస్థీకరణ మాత్రమేనని చెప్పవచ్చు.ఉద్యోగుల సమీక్షలో కూడా మెటా ఇప్పుడు కృత్రిక మేధస్సును ప్రవేశపెట్టింది.ఉద్యోగులు ఇప్పుడు తమ వార్షిక పనితీరు సమీక్షలను రాయడంలో సహాయపడటానికి మెటామేట్ అనే ఏఐ చాట్ బాట్ ను ఉపయోగిస్తున్నారు.ఈ సాధనం చాట్ జీపీటీ తరహాలో పనిచేస్తుంది.ఇది ఉద్యోగుల అంతర్గత పత్రాలు,గమనికలు,ప్రాజెక్ట్ రిపోర్టులు,ఫీడ్ బ్యాక్ను విశ్లేషించి వారి సంవత్సరాంత పనితీరును సారాంశం చేస్తుంది.

# విద్యా హక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీన్నే రాష్ట్రీ య శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభి వృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్రం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్స వాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్యా హక్కు పరిరక్షణ గురించి ఆలోచించా ల్సిన అవసరం అనివార్యంగా ఉంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చిన విధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్య నందించడమూ ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమా రు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడిమానివేస్తున్నారు.షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55 శాతం షెడ్యూల్డ్ తెగల్లో 63శాతం దాకా ఉందని అంచనా.విద్య ను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే.